అమ్మాయిలూ
అబ్బాయిలూ
కలుసుకోవడాలూ
విడిపోవడాలూ కళ్లకు
కట్టే అమెరికే
సంస్కృతీ
విద్విలాసాలు!

# పార్ట్ టైం

ఆరె పద్మజా చౌదరి కథ

ఆ రోజంతా లిండాకు చిరాగ్గా వుంది.

ఎవరు 'హలో' చెప్పినా ముఖాన గంటు తోనే బదులిచ్చిందే తప్ప పెదాలు వికసించ లేదు.

"ఏవిటి కథ?" అంది షరీన్ కనుబొమ లెగరేసి "నథింగ్" అంది అదే చికాకుతో.

"సంథింగ్ రాంగ్ దేర్" అంది షరీన్ వదలకుండా.

"నీకు లంచ్ బ్రేక్‌లో చెప్తాగా... నెమ్మదిలెయ్యి"

"ఓకే... నిజమే చెప్పాలి. నా పీడా విరగడ చేసుకుందుగ్గాను కథలు అల్లకు"

లిండా కోపంగా చూచింది. "నీకెప్పుడైనా అబద్ధం చెప్పానా?" అంది.

"ఇంతవరకు లేదనుకో" అంటూ వెళ్లిపోయింది షరీన్.

లంచ్‌లో కెఫ్టేరియాకు వెళ్లి డోనట్, డైట్ కోక్ తెచ్చుకుంటుండగా షరీన్ ఎదురైంది?

"నేను వస్తున్నాను... వెయిట్ ఫర్ మి" అంది.

"కేంటీన్‌లో పెద్ద క్యూ వుంది. పావు గంట పడుతుంది నీకు. లెట్ మీ గో నాకు ఆకలిగా వుంది" అంది లిండా.

షరీన్ వచ్చేసరికి లిండా శుభ్రంగా తినేసి మెల్లగా పాప్‌సిప్ చేస్తోంది. షరీన్ కళ్లు విశాలం అయ్యాయి.

"ఏమిటి? ఇదంతా ఆకలే" అంది ఆశ్చర్యంగా.

లిండా ముఖం పాలిపోయింది.

"నువ్వు టెన్షన్‌లో వున్నావు లిండా"



అంది.

ఆమె చూపించిన కూపెంత వాత్సల్యాని కే లిండా కరిగిపోయింది. అప్రయత్నంగా ఆమె కళ్లునీళ్లతో నిండాయి.

"టేకిట్ ఈజీ" అంది షరీన్.

క్లీనెక్స్ తీసుకుని కళ్లు తుడుచుకుంది లిండా. తెల్లగా పిండి బొమ్మలా వుంది. నీలి కళ్లు వ్యథతో వాలిపోయాయి. ఎర్రటి

గులాబీ రేకుల్లాంటి అధరాలు ఆవేదనతో వణికిపోతున్నాయి.

ఆమెను కదిలించకుండా ఆమె మౌనాన ఆమెనువదిలేసింది షరీన్. కొద్దిసేపటికి లిండా తేరుకుని, స్వరం సవరించుకుని—

"నా బాయ్ ఫ్రెండ్ విషయం నాకు చాలా కల్లోలంగా వుంది" అంది.

షరీన్ మాట్లాడలేదు. లిండా చెప్పిన ఆ ఒక్క వాక్యానికే ఏదైనా వ్యాఖ్యానించడం సబబుకాదు. ముఖ్యంగా అమెరికన్లు త్వరపడి వ్యాఖ్యానించరు.

అమెరికాలో సంవత్సరంగా ఒక స్త్రీ పురుషుడు కలిసివుంటేవారికి ఒకరిపై ఇంకొకరికి చట్టపరమైన హక్కులు ఏర్పడతాయి. పెళ్లి చేసుకు తీరాలన్న నిబంధన లేదు. అయితే ఐదు సంవత్సరాలు కలిసి వున్నవాళ్లకు సంపూర్ణ హక్కులను చట్టం కలిగిస్తుంది. విడిపోవాలంటే విడాకులు తీసుకునే దంపతులకు మల్లేనే భరణాలు పొందే అధికారాన్ని కలిగివుంటారు.

అయినా విడిపోవటాలు — కలతలు — కన్నీళ్లు తప్పడంలేదు. విడిపోవడం ఒక్కొక్కసారి కొన్ని సంవత్సరాలపాటు మిగిలిపోయిన పార్ట్నర్కు దుఃఖాన్ని కలిగిస్తుంది. విడాకులూ అంతే. పొంతన కుదరకో, పార్ట్నర్స్లో ఒకళ్లు మోసం చేశారనో, మరెందుకో వేరుపడినప్పటికీ మనో వ్యథ వారిని వెంటాడుతూనే వుంటుంది. పిల్లలు కూడా ఒక పట్టాన కొత్త మార్పును స్వీకరించలేరు. స్కూళ్లలో వాళ్ల పర్ఫామెన్సు సన్నగిల్లుతుంది, వారి ప్రవర్తనలో బేధం కొట్టొచ్చినట్టునట్లు కానవస్తుంది. ఇన్ని తెలిసీ ఆడమగా సాధ్యమైనంతవరకూ కలిసిపోయే ప్రయత్నాలుచేసే, చివరకు విడిపోవడమో, విడాకుల పొందడమో చేస్తున్నారు.

అందుకే షరీన్ సలహా చెప్పడానికి తొందరపడలేదు. "నువ్వు చూశావుగా శామీని" అంది లిండా.

"చూశాను" అన్నట్లు తల ఊపింది షరీన్. లిండా వైట్, శామీ బ్లాకు. బ్లాకు అంటే మిక్సెడ్. మిక్సెడ్ అంతా కూడా 'బ్లాక్' క్రిందే జమ. శామీ బ్లాకులాదిట్టమైన పెర్సనాల్టీతోనూ, వైట్ రంగుతోనూ మహా ఆకర్షణీయంగా, యువతుల హృదయాల్లో గిలిగింతలు పెడ్తూ వుంటాడు. అతన్ని మొదటిసారి చూచినప్పుడే షరీన్కి అతని వైఖరి నచ్చలేదు. తన అందం, పెర్సనాల్టీ పట్ల గొప్ప అతిశయ భావంతో మెలగడమేకాకుండా ప్రతి ఆడదీ తనకోసం తపించిపోతుందన్న ఒక చౌకబారు అభిప్రాయం అతనిలో దృఢంగా పాతుకుపోయింది.

స్నేహితురాల్ని నొప్పించదలచక అప్పట్లో ఆమె "శామీ గురించి నీ అభిప్రాయం ఏమిటి?" అంటే —

"గుడ్" అని ముక్తసరిగా ముగించి తప్పించుకుంది. ఇప్పుడలా తప్పించుకునే పరిస్థితికాదు. లిండా చెప్పేదంతా జాగ్రత్తగా విన్నది. ఆమెకు లిండాపట్ల దయకలిగింది. అంతా విన్నాక ఒక్క విషయం స్పష్టమవుతోంది. అతనికి లిండాపట్ల మోజు తీరిపోయింది. ఆమెకా విషయం అర్థం కావడంలేదు. అతని చికాకులకు కారణం తెలిస్తే సర్దుకుందాం అనుకుంటోంది.

మూడు వసంతాలుగా అల్లుకుపోయిన

అనుబంధం అది. అంత తేలిగ్గా తెంచుకోవడానికి మనసు రావడంలేదు.

పాలిపోయిన ఆమె ముఖాన్నే జాలిగా చూస్తూ "నీకొక విషయం చెప్తాను. వింటావా?" అంది షరీన్.

"చెప్పు" ఆశగా చూసింది.

"ఫర్‌గెటిట్... ఫర్‌గెట్ హిమ్. అంతా మర్చిపో... కొత్త జీవితాన్ని ఎంచుకో"

తన సలహా ఆమెను బాధిస్తుందని తెలిసీ స్నేహితురాలిగా విధినిర్వహణ నిమిత్తం కఠిన చిత్తంతో చెప్పింది.

లిండా తెల్లటి మోము మరింత తెల్లగా పాలిపోయింది. నిస్సహాయంగా చూచింది.

"తప్పదు... నువ్వెంత త్వరగా మేలుకుంటే అంత మంచిది"

ఆ తర్వాత ఇద్దరి మధ్యా మాటలు కరువయ్యాయి.

నిట్టూర్పుతూ వెళ్ళిపోయింది లిండా.

తర్వాత వారం రోజులకు షరీన్ నవ్వుతూ పలకరించి — "ఓప్రా మ్యూజికల్ నైట్‌కి వస్తున్నావా?" అంది.

లిండా నిజం చెప్పడానికి తటపటాయించి చివరకు మెల్లగా అంది "శామ్‌కి తీరిక లేదు" అని.

షరీన్ ఆమెకేసి సూటిగా చూచింది.

లిండా తల దించుకుంది.

"గొర్రె కసాయివాడ్నే నమ్ముతుంది"

"తీరిక లేదని అతడు చెప్పాడా?" అంది షరీన్. ఆమెమాటలు పదునుగావున్నాయి.

"అవును" అంది లిండా బేలగా.

"అంత తీరిక లేకుండా ఏం చేస్తున్నాడో కనుక్కున్నావా?"

"ఓవర్‌టైం" తల ఎత్తకుండానే.

"నీ ఖర్మ" షరీన్ కోపంగా వెళ్ళిపోయింది.

లిండాకు బాధ అనిపించింది. షరీన్‌కు కోపం వచ్చినందుక్కాదు. తన పరిస్థితులపైన. అతని మీద తెగని మమకారంపైన..

రెండో రోజున డెరిక్ లంచ్ బ్రేక్‌లో

## చదువు

వెంకట్రావు పుల్లారావుతో చెప్పాడు.

"మా ఇద్దరి పిల్లల్లో ఒకడు ఎల్‌కెజీ, రెండోవాడు యుకెజీ. మరి మీ అబ్బాయి...."

"కెజీ"

— బి.వి.ఎస్.బాబు (తెనాలి)



లిండా ఒంటరిగా వుండడంచూసి వచ్చాడు. ఆమాటా ఈమాట చెప్పి "లిండా ఓ[ప నైట్‌కు నాకు కంపెనీ ఇస్తావా?" అన్నాడు.

లిండా వదనం వాడిపోయింది. ఓ[పా మ్యూజిక్‌ని టీవీలోనే తప్ప [పత్యక్షంగా వినలేదు. ఇప్పుడా అవకాశాన్ని వదులుకుంటే మళ్లీ సాధ్యంకాదు. అయినా ఆ [పో[గాంకు శామీతో వెళ్లాలనుకుంది.

కళ్లెత్తి డెరిక్‌కేసి చూచింది.

ఆశగా చూస్తున్నాడు తన నిర్ణయంకోసం.

ఆమె మనసు ఊగిసలాడింది.

"ఐ లౌ యూ" అన్నాడు నిజాయితీగా.

ఆమె రెండునిమిషాల వ్యవధితీసుకుని —

"ఓకే" అంది.

అతడు సంతోషంతో "హు[రా" అని అరిచాడు.

ఒక్క అడుగు అద్వాన్సు కాబోతోంటే "దట్సెట్" అంది ఆమె వెనక్కు ఒక్క అడుగు వేసి.

శు[కవారం రా[తి పింక్ రంగు పాంటు మీద ఎ[ర టాప్, పైన బ్లేజర్ వేసుకుని తయారైంది. ఎప్పటిలా తేలిగ్గా మేకప్ వేసుకుంది. షరీస్‌కు చెప్పాలనిపించినా ఆగిపోయింది. ఆమెకే ఆమె మనసేమిటో తెలియడంలేదు. ఉన్నట్టుండి గుండెల్లో గుబులు —

గతం నీడలా —

శామీ తనను చుట్టేసి వీడని తాదులా. అతని నిరాదరణ, నిర్లక్ష్యం —

ఆమెను ఎటూ నిర్ణయించుకోనీయలేదు! "కలిసి మ్యూజిక్ [పో[గాం చూడడంలో తప్పులేదుగా" అనుకుంది.

అదిగో సరిగ్గా ఇలాంటి ఆలోచనతోనేగదా శామీతోగూడా స్నేహం మొదలైంది. మొదట్లో కలిసి మూవీ, కలిసి డిన్నర్‌గానే ఎవరికైనా మొదలై కలిసి [బేక్‌ఫాస్టులోకి దించుతుంది.

లిండా మనసు ఊగిసలాడుతూ వుండగానే బయట డెరిక్ కారు హార్న్ వినిపించింది. గబగబా లేచి తలుపు తాళం వేసుకుని వెళ్లింది.

ఆ రా[తి లిబర్టీ రోడ్డంతా కార్లతో రష్‌గా వుంది. పైగా లిండా ఇంటినుండి లిబర్టీ హాలుకి వెళ్లేలోగా ఇరవై [టాఫిక్ లైట్లున్నాయి. మొదటి [టాఫిక్ లైట్ దగ్గర రెడ్ సిగ్నల్ చూడాగానే డెరిక్ అన్నాడు.

"మనం వెళ్లే దారిలో వున్న అన్నీ మనకు రెడ్‌లైట్ చూపిస్తాయి" అని.

అతని స్పీడుకీ, దూరానికి లంకె అంతే అయింది. ఇరవై చోట్ల కలిపి దగ్గరదగ్గర ఇరవై ఐదు నిమిషాలు వేస్టయ్యాయి. వీళ్ల వెళ్లేసరికి [పో[గాం మొదలైంది. మసక చీకట్లో సీటు నంబర్లు చూసుకుంటూ వెళ్లి వాళ్ల సీట్లలో కూర్చుని "హమ్మయ్య" అనుకున్నారు.

"ఎట్ లాస్ట్" అన్నాడు డెరిక్.

లిండా క్లీనెక్స్‌తో చెంపలు అద్దుకుంది.

ఐదు నిమిషాలు అయ్యాక "ఆర్యూ హేపీ?" అన్నాడు డెరిక్.

లిండా మౌనాన్నే జవాబుగా ఇచ్చింది. మరో రెండు నిమిషాలకు అదే [ప్శ్న వినిపించింది.

అయితే ఈసారి [పశ్నించిన కంఠం

వేరు. లిండా కుతూహలంగా ముందుకు ఒంగి చూసింది. ఆ ధ్వని వినవచ్చిన దిక్కు.

ఆమె చెవులు ఆమెనెప్పుడూ మోసం చేయలేదు. ఈసారి కళ్లూ చేలేదు.

ఆ కంఠం నిస్సందేహంగా శామీదేను. అయితే అతడు ప్రశ్నిస్తోంది లిండాని కాదు.

అతని భుజంమీద తలవాల్చుకుని అతని కళ్లలోకి చూస్తోన్న ఓ నల్లజాతి స్త్రీని.

అతడు చేస్తున్న ఓవర్ టైం ఎక్కడో లిండాకు తెలిసివచ్చింది.

తెలియందల్లా శామీకే — లిండాకూడా ఖచ్చితంగా తన వెనకే ఓవర్ టైం చేస్తోందని తెలుసుకోవడానికి అట్టే సమయంపట్టదేమో !

☆ ★ ☆

